కస్తూర్బాలో కోతుల బెడద

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో విద్యార్థినులు
- గాయాలపాలవుతున్న వైనం


కస్తూర్బాలో సంచరిస్తున్న కోతులు

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని కసూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కోతుల బెడదతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉండడంతో కేజీబీవీకి కోతులు అధిక సంఖ్యలో వస్తూ విద్యార్థినులపై దాడి చేస్తున్నాయి. తరగతి గదులు, డార్మెట్ రూం, వంటశాల గదుల్లోకి కోతు లు వస్తుండడంతో విద్యార్థినులు ఆందోళన చెందుతు న్నారు. విద్యాలయంలో ఆరు నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థినులు 349 మంది ఉన్నారు. అసలే కస్తూర్బాలో గదుల కొరత ఉండడం, దీనికి తోడు కోతుల బెడద ఉండడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సమయంలో కోతులు దాడి చేస్తుండడంతో విద్యార్థినులు గాయాలపాలై ఆస్పత్రుల పాలవుతున్నారు. రోజుకు ఒక్కరిద్దరు కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్నారు. డార్మెట్ గదుల్లో నుంచి విద్యార్థినుల బాక్సులను కోతులు ఎత్తుకెళ్తున్నాయి. కోతులను తరిమేందుకు ఎంత ప్రయత్నిస్తున్నా కోతులు ఎదురు దాడి చేస్తున్నాయని విద్యార్థినులు వాపోతున్నారు. అధికారులు స్పందించి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కోతుల బెడద లేకుండా చూడాలి



డార్మెట్ రూంలో బట్టలు తీస్తుండగా కోతుల మంద ఒక్కసారిగా వచ్చి దాడి చేయడంతో కాలికి బలమైన గాయమైంది. కోతుల దాడులతో భయం, భయంగా ఉంది. అధికారులు స్పందించి కోతుల బెడద లేకుండా చూడాలి. – లావణ్య, తొమ్మిదో తరగతి

రెండు సార్లు దాడి చేశాయి



నెల రోజుల్లో కోతులు రెండు సార్లు దాడి చేయడంతో గాయాలయ్యాయి. కోతుల దాడులతో తరగతి గదుల్లో చదువు కోలేకపోతున్నాం. కస్తూర్బాలో ఎక్కడ చూసినా కోతులు గుంపులు, గుంపులుగా దర్శనమిస్తున్నాయి. – మానస, ఎనిమిదో తరగతి

ధర్మయుద్ధ ర్యాలీకి తరలిన ముదిరాజ్‌లు


కామారెడ్డికి తరలుతున్న దామరంచ నాయకులు


హస్నపూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్ : కామారెడ్డిలో సోమవారం నిర్వహించిన ముదిరాజ్ ధర్మ యుద్ధ భేరీకి జిల్లాలోని అన్ని గ్రామాల సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్‌లకు బీఆర్‌ఎస్ సీటు కేటాయించకపోవడం శోచనీయమని నాయకులు పేర్కొన్నారు. బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్, పిట్లం, గాంధారి, లింగంపేట, ఎల్లారెడ్డి, భిక్కనూర్, నాగిరెడ్డిపేట్, రాజంపేట, దోమకొండ మండలాల్లోని గ్రామాల సంఘ సభ్యులు పలు వాహనాల్లో జిల్లాకు చేరారు. తమను ఓటు బ్యాంకుగా చూడడం మాని ఎమ్మెల్యే సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు.


భిక్కనూర్‌లో..



గాంధారిలో..

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు


ఎల్లారెడ్డిలో పూజ చేస్తున్న న్యాయమూర్తి హారిక


బ్రహ్మజీవాడిలో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణేశ్ మండపాల్లో గణనాథునికి భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. ఎల్లారెడ్డిలోని న్యూ ఆబాది కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో మున్సిఫ్‌కోర్టు న్యాయమూర్తి హారిక ప్రత్యేక పూజలు చేశారు. తాడ్వాయి మండలంలోని బ్రహ్మజీవాడి, క్రిష్టాజివాడి గ్రామాల్లో గణేశ్ నిమజ్జనం చేపట్టారు. ఎల్లారెడ్డి పట్టణంలోని నీలకంఠేశ్వరాలయం గణేశ్ మండపం వద్ద గణపతి హోమం, అన్నదానం, తాడ్వాయి మండల కేంద్రంలోని ఫైటర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. దోమకొండ మండలంలోని ముత్యంపేటలో ఐక్యత ఫెడరేషన్ సభ్యులు లడ్డూ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి లడ్డూను రూ.65,555కు దక్కించుకున్నారు.

నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): గణేశ్ నిమజ్జనోత్సవాలను ప్రశాతంగా నిర్వహించాలని సీఐ రామన్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశమయ్యారు. డీజేలకు అనుమతి లేదని, శోభాయాత్రలో చిన్న సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసి ఎవరికీ ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎస్సై రాజు, సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపీటీసీ బీరయ్య, వీడీసీ చైర్మన్ కుమ్మరి రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, విండో చైర్మన్ కమలాకర్‌రావు, మండల కో–ఆప్షన్ సభ్యుడు అల్తాఫ్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మంకీఫుడ్ కోర్టులో మొక్కల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలంలోని పోచారంశివారులో ఉన్న మంకీఫుడ్ కోర్టులో మొక్కలను ఎంపీడీవో రఘు సోమవారం పరిశీలించారు. మొక్కల మధ్య పెరిగిన గడ్డిని వెంటనే తొలగింపజేయాలన్నారు. అనంతరం గోపాల్‌పేటలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయనవెంట గ్రామపంచాయతీల కార్యదర్శులు భూమేశ్వర్, తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్న తదితరులున్నారు.

మార్కెట్ కమిటీ దుకాణానికి వేలం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని 13వ నంబర్ దుకాణాన్ని ఏడాది ప్రాతిపదికన అద్దెకు ఇచ్చేందుకు అక్టోబర్ 6వ తేదీన వేలం పాట నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్, కార్యదర్శి కాశీ నారాయణ, దూమ్‌డా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు డీడీతోపాటు దరఖాస్తును ఈనెల 27వ తేదీ సాయంత్రం 5గంటలలోగా అందజేయాలని సూచించారు.

నేడు విండో మహాజనసభ

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని పద్మాజివాడి సింగిల్ విండో మహాజన సభను మంగళవారం నిర్వహించనున్నట్లు విండో సీఈవో దేవేందర్ తెలిపారు. సకాలంలో రైతులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మద్యంసేవించి వాహనాలు నడపొద్దు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని ఆటో డ్రైవర్లకు ఎస్సై గణేశ్ సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆటోడ్రైవర్లకు ఆయన అవగాహన కల్పించారు. వాహనాలకు నంబర్ ప్లేట్ సరిగా ఉండాలని, ఫిట్‌నెస్, ఇనురెన్స్ కలిగి ఉండాలని, ముందు సీట్లలో ప్రయాణికులను కూర్చోబెట్టవద్దని, సౌండ్‌బాక్స్‌లు పెట్టొదని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

- కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె


నస్రుల్లాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు


లింగంపేటలో..

సాక్షి నెట్‌వర్క్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై ప్రదర్శిస్తున్న మొండి వైఖరిని వీడాలని అంగన్‌వాడీ ఉద్యోగులు అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్లు చేపడుతున్న సమ్మె సోమవారం కొనసాగింది. గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు అంగన్‌వాడీలు వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడాతమన్నారు. నస్రుల్లాబాద్, నిజాంసాగర్, గాంధారి, లింగంపేట, ఎల్లారెడ్డి, తాడ్వాయి, భిక్కనూర్, బాన్సువాడ, బీబీపేట్ మండలాల్లో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడళ్ల వద్ద మానవహారంగా ఏర్ప డి తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. తాడ్వాయిలో బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు.


బీబీపేటలో..


భిక్కనూర్‌లో రాస్తారోకో చేస్తున్న ఉద్యోగులు

అర్హులకు దళితబంధు ఇవ్వాలి


ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘ సభ్యులు

పిట్లం(జుక్కల్): అర్హులకు దళితబంధు ఇవ్వాలని మండల దళిత సంఘం నాయకులు, సభ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అతిథి గృహం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొంత మంది నాయకులు తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే దళిత బంధు ఇస్తున్నారని ఆరోపించారు. అధికారులు పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు బాల్‌రాజ్, సురేశ్, సాయిలు, అశోక్, లక్ష్మణ్, బాలు, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

జీవో 142ను రద్దు చేయాలి


ధర్నా చేస్తున్న ఉద్యోగులు

కామారెడ్డి టౌన్: వైద్య శాఖలో ఉద్యోగులకు అన్యాయం చేసే జీవో 142ను తక్షణమే ప్రభుత్వం రద్దు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ చంద్రమోహన్, డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మణ్‌సింగ్‌కు ఉద్యోగులు, టీఎన్జీవోస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి సాయిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వృథా పోవద్దు


మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

మాచారెడ్డి: దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు వృథాపోవద్దనే ఉద్దేశ్యంతో స్మృతి వనం నిర్మాణానికి మేరీ మిట్టి మేరీ దేశ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీజేపీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి తెలిపారు. మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రజల నుండి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక రుణాలను చెల్లించాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): రైతులు దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించాలని విండో చైర్మన్లు ప్రభాకర్‌రావు, కమలాకర్‌రావు సూచించారు. మండల కేంద్రంతో పాటు ఉత్తునూర్ గ్రామాల్లో విండో మహాజన సభలు నిర్వహించారు. విండో కార్యదర్శులు లావాదేవీలను చదివి వినిపించారు. కార్యక్రమంలో సీఈవోలు విఘ్నేశ్ గౌడ్, నహీం, విండో వైస్ చైర్మన్లు సామల సంగవ్వ రవీందర్‌రెడ్డి, పీర్ సింగ్, సర్పంచులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మోతె సాయవ్వ రాములు, ఎర్రం నర్సయ్య, భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచులు రవి, ప్రభాకర్ రావు, ఎంపీటీసీలు బీరయ్య, రాంచందర్‌రావు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు రుణాలు ఇవ్వాలి

భిక్కనూరు: అసైన్డ్ భూములు ఉన్న రైతులకు సింగిల్‌విండోల ద్వారా రుణాలు ఇవ్వాలని జంగంపల్లి విండో మహజనసభ తీర్మానించింది. డీసీసీబీ డైరెక్టర్ గొండ్ల సిద్ధరాములు అధ్యక్షతన విండో మహజన సభ నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని భూములకు రుణాలు ఇవ్వాలని తీర్మాణం చేశారు. విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ నర్సింహులు యాదవ్, డైరెక్టర్లు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమ్మె ప్రారంభం


కామారెడ్డిలో సమ్మె చేస్తున్న ఆశావర్కర్లు


నాగిరెడ్డిపేటలో..

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు జిల్లా వ్యాప్తంగా మున్సిపల్, తహసీల్ కార్యాలయ ఎదుట సోమవారం సమ్మె చేపట్టారు. రూ.18వేల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలంటు నినాదాలు చేశారు. కామారెడ్డి, నాగిరెడ్డిపేట్, దోమకొండ, భిక్కనూర్, పిట్లం, జుక్కల్ మండలాల్లో ఆశావర్కర్లు సమ్మె చేపట్టారు. చాలిచాలని జీతాలతో కుటుంబ పోషణ భారవమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. – సాక్షి నెట్‌వర్క్


దోమకొండలో..


పిట్లంలో..

విద్యార్థులు నష్టపోకుండా చూస్తాం



బీబీపేట: నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాలలో సిబ్బందిని నియమించి విద్యార్థు లు నష్టపోకుండా చూస్తామని జడ్పీ వైస్‌చైర్మన్ ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కళాశాలలో కళాశాల కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా లెక్చరర్లు లేకపోవడంతో సమావేశానికి హాజరైన ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాంతో మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ బాలమణి, సత్యనారాయణ, భూమేశ్, ఆసిఫ్, రాం రెడ్డి, సంతోష్‌గౌడ్, నర్సింలు పాల్గొన్నారు.

ప్రత్యేక జీపీగా ఏర్పాటు చేయాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మెల్లకుంటతండా జీపీ పరిధిలోని మహాదేవునిగడ్డ తండాను ప్రత్యేక జీపీగా ఏర్పాటు చేయాలని గ్రామ సభలో సభ్యులు తీర్మానించారు. సర్పంచ్ కేస్లీభాయి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సవాయిసింగ్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఉద్యోగ భద్రత కల్పించాలి

కామారెడ్డి రూరల్: ఈ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కంప్యూటర్ ఆపరేటర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఈకేవైసీపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాజంపేట: మండల రేషన్ డీలర్లు లబ్ధిదారుల ఈకేవైసీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. మండల తహసీల్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డీలర్లు తప్పకుండా సమయపాలన పాటించి లబ్ధిదారుల ఈకేవైసీ చేయాలని ఆదేశిఆంచారు.

రేషన్‌లో కలిసింది ప్లాస్టిక్ బియ్యం కాదు

రాజంపేట: ఇటీవల రేషన్ బియ్యం సరఫరాలో వచ్చింది ప్లాస్టిక్ బియ్యం కాదని ప్రొటీన్స్, విటమిన్స్‌కు మిల్లు నుంచి కలిపిన ఎఫ్ఆర్‌కె కేర్ నాల్స్ బియ్యం అని తహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ నెల 11న బీజేపీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సివిల్ సప్లై వారిచే బియ్యం నమునాలు సేకరించి ల్యాబ్‌లో పరీక్ష చేయించగా ప్లాస్టిక్ బియ్యం కాదని తేలినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందొద్దని, సోషల్ మీడియాలో వచ్చే అవాస్తవాలను నమ్మొద్దని సూచించారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

కామారెడ్డి టౌన్: జీవో 317 బాధిత నాన్ స్పౌజ్ టీచర్లను స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు బదిలీలు చేయాలని నాన్ స్పౌజ్ బాధితులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటి, జిల్లా అధ్యక్షుడు ప్రవీన్‌నాయక్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా దీన్‌దయాళ్ జయంతి

కామారెడ్డి టౌన్: బీజేపీ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు విపుల్, కౌన్సిలర్లు నరేందర్, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సురేశ్ పాల్గొన్నారు.

అధ్యాపక వైద్యుల హర్షం

కామారెడ్డి టౌన్: ప్రభుత్వం అధ్యాపక వైద్యులకు న్యాయం జరిగేలా జీవో నంబర్ 164, 165 విడుదల చేయడంపై కామారెడ్డి మెడికల్ కళాశాలలో టీచింగ్ వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి సంబురాలు చేపట్టారు. కార్యక్రమంలో వైద్యులు శరత్‌కుమార్, అవైస్ ఘోరి పాల్గొన్నారు.

దేవునిపల్లిలో శోభాయాత్ర

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో వినాయక శోభయాత్ర ఘనంగా ప్రారంభమైంది. భక్తులకు పలు యువజన సంఘాల వారు స్వామివారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

ఇంటిపన్నులు వసూలు చేయాలి

భిక్కనూర్: అన్ని గ్రామాల్లో ఇంటిపన్నులను వంద శాతం వసూలు చేయాలని ఎంపీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. భిక్కనూర్ జీపీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట జీపీ క్లర్క్ సిద్ధరాములు, సిబ్బంది ఉన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

గాంధారి(ఎల్లారెడ్డి): రైతులు సహకార సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని విండో చైర్మన్ సాయికుమార్ అన్నారు. చైర్మన్ అధ్యక్షతన విండో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విండో కార్యదర్శి మోహన్‌రెడ్డి విండో లావాదేవీలను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఉద్దల్‌సింగ్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాదిరి పోలింగ్

గాంధారి(ఎల్లారెడ్డి): పోతంగల్ కలాన్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మాదిరి పోలింగ్ నిర్వహించినట్లు ఇన్‌చార్జి హెచ్ఎం సత్యనారాయణ తెలిపారు. పోలింగ్‌లో విద్యార్థి నాయకురాలిగా సంధ్యారాణి ఎన్నికైనట్లు తెలిపారు. ఓటు హక్కు విని యోగంపై మాదిరి పోలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ఫార్మసిస్టుకు సన్మానం

దోమకొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఫార్మసిస్టు విమలను ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, మాజీ సర్పంచ్ నల్లపు శ్రీనివాస్, రైతుబంధు జిల్లా డైరెక్టర్ శంకర్ రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ సంగీత్‌కుమార్, నాయకులు కానుగంటి శారద పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన

కామారెడ్డి అర్బన్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముట్టడిని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్‌కు గ్రూప్ వన్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన లింగవోళ్ల మనెవ్వకు మంజూరైన రూ. 78 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవులు, వైస్ఎంపీపీ నర్సింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రాజు, అనిల్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో పనులు



బీబీపేట: మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి విఠల్ అన్నారు. పాఠశాలను ఎస్ఎఫ్ఐ, బీవీఎం సభ్యులు సోమవారం సందర్శించారు. విద్యార్థులతో కూరగాయలు కట్ చేయించడం, భోజనాలు వడ్డించడం, వంట పనులు చేయిస్తున్నారని మండిపడ్డారు. సరిపడా మరుగుదొడ్లు, తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆయన వెంట విద్యార్థి నాయకులు అరుణ్, సమీర్, యశ్వంత్, మనోజ్ తదితరులున్నారు.

27న భూమిపూజ

బాన్సువాడ : ఈ నెల 27న బాన్సువాడలో నియోజకవర్గ ఒడ్డెర సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి భూమిపూజ చేయనున్నట్లు ఒడ్డెర సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పిట్ల శ్రీధర్ సోమవారం తెలిపారు. సోమేశ్వర్ శివారులో ఒడ్డెర సంఘ భవనానికి భూమి పూజ అనంతరం భారత్‌గార్డెన్‌లో నిర్వహించే కృతజ్ఞత సభలో స్పీకర్, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. రూ.30లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. ఒడ్డెరులు తరలిరావాలని ఆయన కోరారు.

మున్నూరుకాపు సంఘం కమిటీ ఎన్నిక

బాన్సువాడ : బాన్సువాడ మండల మున్నూరుకాపు మండల అధ్యక్షుడిగా పత్తి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా బోనాల సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంద సంగమేశ్వర్, అధ్యక్షుడిగా పత్తి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా గాండ్ల సాయిలు, సత్యం, దాసరి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వీరేశం, కోశాధికారిగా దాసరి గంగాధర్, ముఖ్య సలహాదారులుగా దాసరి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం

బిచ్కుంద(జుక్కల్): బిచ్కుందలో సోమవారం సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను ఎంపీపీ అశోక్ సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే హన్మంత్‌షిండే కృషితో బిచ్కుందలో సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులకు రూ.12 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాగనాథ్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు రాజు, బాలు, వెంకట్‌రావు, మహేశ్, పాషా, రాంచందర్, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లంశివారులో పెద్దమ్మతల్లి ఆలయన నిర్మాణ పనులకు ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ చేశారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆలయ నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేశారని సంఘం అధ్యక్షుడు కాదిరెడ్డి రమేశ్ తెలిపారు. సర్పంచ్ సరళ, ఎంపీటీసీ శ్రావణి, ఏఎంసీ నర్సింలు, ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, పుట్టి లక్ష్మణ్, హన్మాండ్లు, పుట్టి శేఖర్, హరిప్రసాద్, టేకుల రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని వడ్డెరలు విజయవంతం చేయాలి



బాన్సువాడ రూరల్: బాన్సువాడలో ఈనెల 27న నిర్వహించే వడ్డెర సంక్షేమ భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమంతో పాటు ఆత్మీయ సమ్మేళనాన్ని వడ్డెరలు విజయవంతం చేయా లని సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పిట్ల శ్రీధర్ కోరారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సోమేశ్వర్ సమీపంలో విలువైన స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని వడ్డెర కులస్తులు, పార్టీ నాయకులు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థుల ర్యాలీ

దోమకొండ: మండలంలోని చింతమాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్వచ్ఛతాహీ సేవా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సార్ల నర్సవ్వ, పంచాయతీ కార్యదర్శి రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.